APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 13-11-2024 | సంపుటి : 15 | సంచిక : 129 | పేజీలు : 12 | వెల : 5/-



ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా షేక్ షహనాజ్ 2లో



ట్రస్మా సమావేశంలో పలువురికి బాధ్యతలు.. 2లో

# అటు కేటీఆర్, ఇటు రేవంత్ !

- ఢిల్లీ చేరిన తెలంగాణ రాజకీయం
- ముంబైలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- అసలేం జరుగుతోంది?
- ఢిల్లీ పర్యటన అనంతరం సీఎం రేవంత్ మహారాష్ట్ర పర్యటన.
- పలువురు కేంద్ర పెద్దలను కలిసే పనిలో కేటీఆర్, రేవంత్ పై ఫిర్యాదు
- మూడు పార్టీల ముఖ్యనేతలు ఔట్ ఆఫ్ స్టేషన్ ఉండటంతో ఆసక్తి?



**చెన్నూరి అన్వేష, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ రాజకీయ హస్తినకు చేరింది. ఇప్పటికే బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఢిల్లీలో ఉండగా ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి కూడా ఢిల్లీ పయనమవుతున్నారు. మంగళవారం రేవంత్ ఢిల్లీ పర్యటన కు వెళ్తున్నారు. దీంతో ఢిల్లీలోఅసలేం జరగబోతోంది అన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ కారణంగానేతెలంగాణ పాలిటిక్స్ ఔట్ ఆఫ్ స్టేషన్‌గా మారాయి. మూడు పార్టీల ముఖ్య నేతలు రాష్ట్ర పాలిటిక్స్‌పై రాష్ట్రం దాటి విమర్శలు చేసుకోవడంహాట్‌టాపిక్‌గామారాయి ఢిల్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ పై కేటీఆర్ కంప్లైంట్ చేస్తే మహారాష్ట్ర ప్రచారంలో కిషన్‌రెడ్డి కాంగ్రెస్ పై కౌంటర్స్‌కి రెడీ అయ్యారు. ఇదే తరుణంలో మ-రోసారి సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన ఉత్కంఠ రేపుతోంది. ఇక సీఎం రేవంత్ ఢిల్లీలో ఏఐసీసీ పెద్దలతో సమావేశం కానున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు కేబినెట్ విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చిస్తారనే టాక్ వినిపిస్తోంది. దీంతోపాటు రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై హైకమాండ్‌కు వివరించనున్నారు. అలాగే సంక్షేమం,

మిగతా 2వ పేజీలో...

# ఇలా ఐతే కష్టమే!

- కాంగ్రెస్ పార్టీలో నయా చర్చ.
- మంత్రులు,ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ గుర్రుగా ఉన్నారా?
- సీఎం రేవంత్ పార్టీ నేతలపై సీరియస్ అయ్యారా?
- విమర్శల్ని తిప్పికొట్టడంలో అట్టర్ ఫ్లాప్ కావటంలో కారణమేంటి?
- సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా క్లాస్ పీకినట్లు సమాచారం.



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు కావస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ వస్తోంది. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణమాఫి లాంటివి అమలు చేసింది అంతేకాకుండా గ్రూప్ -1 పరీక్ష నిర్వహించ డంతోపాటు డీఎస్సి నోటిఫికేషన్ వేసి 11వేల పై చిలుకు ఉపాధ్యాయ పోస్ట్ లు భర్తీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్తోంది. ఇదంతా బాగానే ఉన్నా అమలవుతున్న పథకాలను ప్రచారం చేయడంలో విఫలం అవుతుందనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో నే జరుగుతుండటం చర్చనీయాంశం గా మారింది. గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అమలు చేసిన పథకాలను ప్రచారం చేయడంతో పాటు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు బీఆర్ఎస్ పార్టీ నేతలు అలా తాము కూడా ఎందుకు ప్రచారం చేసుకోలేక పోతున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలే విస్మయం వ్యక్తంచేస్తున్నట్లు సమాచారం. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సోషల్ మీడియా వేదిక గాను, బహిరంగంగా విమర్శల దండయాత్ర చేస్తున్నా కూడా కాంగ్రెస్ లో బడా నేతలు మాకెందుకులే? మమ్మల్ని కాదు కదా అన్నట్లు సైలెంట్ గా ఉంటూ వస్తున్నారు. ప్రధానంగా కేటీఆర్, హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తూ కాంగ్రెస్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా కూడా ప్రభుత్వంలోని పెద్దలు ఎవ్వరూ వాళ్లని ధీటుగా ఎదుర్కోలేకపోతున్నారనే ప్రచారం జరుగుతోంది. కేవలం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క పొన్నం ప్రభాకర్, అప్పుడప్పుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తప్ప మిగతా మంత్రులుగానీ,ఎమ్మెల్యేలు గానీ స్పందించకపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి గుర్రుగా ఉన్నట్టు సమాచారం. ఇదే విషయం ఇప్పుడు గాంధీభవన్ సర్కిల్ లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రచారం చేయడంతో పాటు ప్రతిపక్షాలకు ఒక్కడే ధీటుగా సమాధానం చెప్తున్నారు. వేదికలపై కూడా ఆయన మాత్రమే గళం విప్పుతున్నారు. విమర్శలకు ప్రతివిమర్శలు చేస్తున్నారు. అయితే రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనకు సంబంధించి ప్రతిపక్షాలు పనిగట్టుకుని దుష్ప్రచారం ప్రచారం చేస్తున్నప్పటికీ ఇటు పార్టీపరంగా వారినిధీటుగా ఎదుర్కోలేకపోతున్నా రనే

మిగతా 2వ పేజీలో...



## నేడు ఒంగోలుకు యూత్ కాంగ్రెస్ చీఫ్

2లో

- నిరుద్యోగం ఆరోగ్యానికి మరింత హానికరం : లక్కరాజు
- నిరుద్యోగ సమస్య పై చంద్రబాబు వైఖరేమిటి..?

ఇప్పటికైనా మన రాష్ట్రంలో ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పై దృష్టి పెడితే మన ఆంధ్రప్రదేశ్ అభివృధి పథంలో ముందుకు సాగుతుందన్ని ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ 2లో

# హరీశ్, కేటీఆర్‌కు మోదీ గిఫ్ట్!

- అసలేం జరుగుతోంది?
- వీరి నియోజక వర్గాల్లో హైవే నిర్మాణానికి నిధులు
- రూ.1100 కోట్ల నిధులతో ఈ నేషనల్ హైవే!
- సిరిసిల్ల టూ సిద్దిపేటరోడ్డుపై 25చోట్ల డేంజర్ మలుపులు
- 150 ఫీట్ల వెడల్పు 54 కి.మీ పొడుగు హైవే నిర్మాణం
- ప్రత్యేకత ఏమీ లేదంటున్న బీఆర్ఎస్, బీజేపీ



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

ఆర్ఎస్ కీలక నేతలు హరీశ్ రావు, కేటీఆర్ కు కేంద్రంలోని మోదీ సర్కార్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. వీరి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాలను కలుపుతూ హైవే నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. సిరిసిల్ల నుంచి సిద్దిపేట వరకు నలుగు లైన్ల హైవే నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి రూ.1100 కోట్లను అనుమతులు ఇచ్చింది. ఈ రోడ్డు పొడవు 36 కి.మీ ఉండగా 25 చోట్ల డేంజర్ మలుపులు ఉన్నాయి. ఇప్పటికే సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి సిద్దిపేట జిల్లాలోని దుద్దెడ వరకు హైవే 365బీ ఉంది. అయితే ప్రస్తుతం గ్రీన్ సిగ్నల్ రావడంతో ఈ రోడ్డును సిద్దిపేట మీదుగా సిరిసిల్ల వరకు పొడిగించనున్నారు. దీంతో దుద్దెడ సిద్దిపేట మధ్య పనులు చేపట్టారు. సిరిసిల్ల నుంచి హైదరాబాద్ వెళ్లేవారు ఈ రోడ్డుపైనే రాకపోకలు సాగిస్తుంటారు.

**సిరిసిల్ల టూ సిద్దిపేట రోడ్డుపై 25చోట్ల డేంజర్ మలుపులు**

సిరిసిల్ల నుంచి సిద్దిపేట వరకు 36 కి.మీ దూరం ఉంటుంది. ఈ రోడ్డుపై 25చోట్ల డేంజర్ మలుపులున్నాయి. దాదాపు ప్రతీ కిలో మీటరున్నరకు ఓ మలుపు ఉంటుందన్నమాట. దీంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పుడు చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణంతో వాహనదారుకలు ఈ టర్నింగ్ ల టెన్షన్ తప్పనుంది. ఈ రోడ్డు మార్గం లో సిరిసిల్ల మానేరు వాగుపై మరో కొత్త బ్రిడ్జిని నిర్మించనున్నారు.

**150 ఫీట్ల వెడల్పు 54 కి.మీ పొడుగు హైవే నిర్మాణం**

సూర్యాపేట నుంచి దుద్దెడ వరకు ఉన్న ఈ రహదారి 365బీని ఎక్స్టెన్షన్ చేస్తూ మొత్త 54 కి.మీ మేర రోడ్డును నిర్మించనున్నారు. 150 అడుగుల(ఫీట్ల) వెడల్పుతో

మిగతా 2వ పేజీలో...



# అన్నివర్గాలకు రేవంత్ వెన్నుపోటు!

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- అబద్ధాల పాలనతో తెలంగాణ ప్రజలను నయవంచన
- అబద్ధపు మాటలతో అన్ని వర్గాలకు వెన్నుపోటు
- ఇదీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు
- ముంబయిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసింది వాస్తవమైతే చర్చిద్దాం!
- రాహుల్ గాంధీకి సవాల్ చేస్తున్నా!
- ముంబై ప్రెస్ క్లబ్‌లో చర్చకు సిద్ధమా?

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణలో ఏడాదిగా ప్రభుత్వం నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలతో నిత్యం ప్రజలను మోసం చేస్తోందని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ముంబయిలో ఎన్నికల ప్రచారం

మిగతా 2వ పేజీలో...

# కేటీఆర్‌ను బీజేపీ కాపాడుతుందా?

- ముందున్న మూడు ఆప్షన్లు ఇవే!
- ఫార్ములా-ఈ కేసు నుంచి కేటీఆర్ బయటపడనున్నారా?
- ప్రస్తుతం ఈ కేసు గవర్నర్ కోర్టులో బంతి
- కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లుగానే గవర్నర్ నడుచుకునే అవకాశం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

ఫార్ములా-ఈ కేసు నుంచి కేటీఆర్ బయటపడనున్నారా? బీజేపీ సహకారంతో కేసు విచారణ నుంచి తప్పించుకోనున్నారా? కేటీఆర్ ఢిల్లీకి వెళ్లిందే అందుకా?గత రెండు రోజులుగా కాంగ్రెస్ నేతల కామెంట్స్, పలు మీడియాలో కథనాలు ఈ ప్రశ్నకు సమాధానం అవును అనే విన్పిస్తున్నాయి. నిన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ ఫార్ములా-ఈ రేసు కేసులో తనను కాపాడుకునేందుకు ఢిల్లీ వెళ్లాడని ఆరోపించారు. ఆయన తప్పు చేయకుంటే విచారణకు సహకరించాలన్నారు. మరో కీలక మంత్రి పొంగులేటి సైతం ఇదే విధంగా కామెంట్ చేశారు. కేటీఆర్ రేపో మాపో అరెస్ట్ అవుతానని తెలిసి అంబానీ, అదానీ,ఆర్ఎస్ఎస్ బీజేపీ పెద్దల్ని కల్సి తనపై నమోదు కేసులు మాఫీ చేసుకోవడం కోసమే ఢిల్లీవెళ్లాడంటూ ఆరోపణలు చేశారు బీజేపీ పెద్దలతో రాజీ కుదుర్చుకోవడానికే కేటీఆర్ ఢిల్లీ వెళ్లినట్లు తమకు సమాచారం ఉందంటూ సంచలన కామెంట్స్ చేశారు. కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ గా పని చేస్తోందని మంత్రి సీతక్క కామెంట్ చేశారు.

**ప్రస్తుతం ఈ కేసు గవర్నర్ కోర్టులో బంతి**

ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ సెక్షన్ 17ఏ ప్రకారం మంత్రిగా పని చేసిన కేటీఆర్‌ను

మిగతా 2వ పేజీలో...





# నేడు ఒంగోలుకు యూత్ కాంగ్రెస్ చీఫ్

- నిరుద్యోగం ఆరోగ్యానికి మరింత హానికరం : లక్కరాజు రామారావు
- నిరుద్యోగ సమస్య పై చంద్రబాబు వైఖరేమిటి..?

**బ్యూరో ఇంచార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త:**

ఇప్పటికైనా మన రాష్ట్రంలో ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పై దృష్టి పెడితే మన ఆంధ్రప్రదేశ్ అభివృధి పథంలో ముందుకు సాగుతుందన్ని ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. నిరుద్యోగం ఆరోగ్యానికి హానికరం అనే అంశాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అర్థమయ్యేలా..నిత్యం రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపడుతూ.. అందులో భాగంగానే నేడు ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణానికి విచ్చేయుచున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు విచ్చేయనున్నారు.సరిగ్గా మధ్యాహ్నం మూడు గంటలకి ఆయన ఒంగోలు చేరుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిరుద్యోగ సమస్య పై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని మీడియా సమావేశం ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజెప్పే ప్రయ-ుత్నం చేస్తారు.కావున ప్రకాశం జిల్లా నిరుద్యోగ యువత ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా పిలుపునిచ్చారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**తిరుమలాయపాలెం, నీలగిరి వార్త :**



పేకాట సవరాలపై పోలీసులు దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ శివారులో చోటు చేసుకుంది ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం పిండిప్రోలు గ్రామానికి చెందిన కొందరు పేకాట ఆడుతున్నానె పక్క సమాచారం అందుకున్న పోలీసులు పేకాట స్థావరాలపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు వీరి నుంచి 2350 నగదు మూడు బైకులు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.



# ట్రస్మా సమావేశంలో పలువురికి బాధ్యతలు..

**నీలగిరి వార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

హైదరాబాద్ ప్యారడైస్ లయన్స్ క్లబ్ వేదికగా మంగళవారం ట్రస్మా రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ప్రతినిధులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునట్లు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మాజీ సైనికుడు అబ్దుల్ అజీజ్ ప్రకటన ద్వారా తెలియజేశారు. మంచిర్యాల జిల్లాకు చెందిన మల్లెత్తుల రాజేంద్ర పాణి రాష్ట్ర అధ్యక్షుడిగా, పెట్టం మల్లయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, చిందం చంద్రశేఖర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు తెలిపారు. మల్లెత్తుల రాజేంద్ర పాణి గత మూడు దశాబ్దాలుగా ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి చేస్తున్న కృషి వల్ల నేడు పదవి వచ్చిందని అన్నారు. ఎన్నికైన జిల్లా నాయకులు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు.

# ఇలా ఐతే కష్టమే!

మొదటిపేజీ తరువాయి..

విమర్శలు వినిపిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా సమర్ధవంతమైన విధంగా కౌంటర్ ఇవ్వడం లేదని చర్చ జరుగుతోంది.ఈ నేపథ్యంలోనే ఇటీవల కాలంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కూడా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలను తిప్పుకొట్టడంలో అట్టర్ ఫ్లాప్ అయిందని సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా క్లాస్ పీకినట్లు సమాచారం. ఇదిలా ఉంటే త్వరలో జరిగే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీకి తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రతిపక్షాల విమర్శలను ఇటు ప్రభుత్వ పరంగా అటు పార్టీ పరంగా సమర్థంగా ఎదుర్కొని కాంగ్రెస్ అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలతోపాటు కులగణన ను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకపోగలిగితే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ఢోకా లేదని రాజకీయ విశ్లేషకులు, ఆపార్టీలోని పలువు-రు కీలక నేతలు చెప్తున్నారు. లేదంటే ప్రతిపక్షాలతో ఇబ్బందులు తప్పవని అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికలతో పాటు త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నష్టపోవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా షేక్ షహనాజ్





- ఉపాధ్యక్షులుగా షేక్ అబ్దుల్ ఖలీల్ నియామకం
- హక్కు అంటే ఒక విధమైన స్వేచ్ఛ : షహనాజ్
- కూడు, గూడు, గుడ్డ అనే మూడుకంటే ఎక్కువ తెలీదు : షేక్ అబ్దుల్ ఖలీల్

**బ్యూరో ఇన్చార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరి వార్త:**

ముస్లింల సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా " షేక్ షహనాజ్ "కు మరియు ముస్లింల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా " షేక్ అబ్దుల్ ఖలీల్ " లకు ముస్లింల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మొహమ్మద్ రఫీ చేతుల మీదగా నియామక పత్రాలను పొందడం జరిగింది.అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు " షేక్ షహనాజ్ " మాట్లాడుతూ హక్కు అంటే ఒక విధమయినటువంటి స్వేచ్ఛ అంటూ ఇది మనకు సంక్రమించే అధికారం వంటిదన్నారు.ఇలా ప్రతి మానవునికి సాధారణంగా ఈ హక్కులు వ్యక్తి నివసించే సమాజం,ప్రాంతం దేశాన్ని బట్టి ఉంటాయన్నారు.అంటే,వారికి లభించిన హక్కుల్ని వారు తమ దేశ సరిహద్దుల్లో మాత్రమే పరిపూర్ణంగా పొందగలుగుతారన్న మాట..ఉదాహరణకు అన్నీ దేశాలలో నివసించే వారికి ఓటు హక్కు ఉంటుంది.కాని వారు ఆ అధికారం ఉంది కదా అని ఏ దేశంలో పడితే ఆ దేశంలో ఓటు వెయ్యలేకపోవడం నేటికీ బాధాకరమన్నారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు " షేక్ అబ్దుల్ ఖలీల్ " మాట్లాడుతూ మానవ హక్కుల గురించి బహుకొద్ది మందికి మాత్రమే తెలుసన్నారు.మానవునికి ఆదిమ కాలం త-రువాత 'కూడు,గూడు,గుడ్డ' అనే మూడుకంటే ఎక్కువ తెలీదు.మానవ హక్కులతో ఇస్లాంకున్న సంబంధం గురించి విశ్లేషిస్తే ఇస్లాం కేవలం ఓ మత సిద్ధాంతమే కానీ..మత విశ్వాసం కాదన్నారు.ఇది ఆధ్యాత్మిక వికాసం వంటిదన్ని,మానవీయ సద్గుణాల నిర్మాణం,వాటి సంస్కరణ వరకే పరిమితం కాదన్నారు.అది సర్వతోముఖ, సమన్విత ఏకాంకంగా భావించనన్నారు.అందులో న్యాయవంతమయిన ఆర్థిక విధానం, సమతూకం,సమతౌల్యం,సామ-రస్యం, సుహృద్భావన గల సామాజిక వ్యవస్థ, సివిల్,క్రిమినల్,జాతీయ,అంతర్జాతీయ శాసనాలు,నియమ నిబంధనలు, ప్రత్యేక జీవనతత్వం,శారీరక శిక్షణకై విశేష-మయిన ఏర్పాట్లున్నాయంటూ ఆయన ప్రతిఘటించారు.ఇవన్నీ అది ప్రసాదించే మౌలిక విశ్వాసానికి నైతిక, ఆధ్యాత్మిక స్వభావానికి ఉద్భవించిన కొమ్మలు,రెమ్మలతో సమానమన్నారు. మహాత్మగాంధీ మాటల్లో చప్పాలంటే, "ప్రస్తుతం ప్రపంచంలో పనిచేస్తున్న ఏకైక ప్రజాస్వామ్య బద్ధమయిన విశ్వాసం-ఇస్లాం అని నేను భావిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. అనంతరం సామాజిక సేవకులు,చీమకుర్తి పట్టణంలో అహర్నిశలు శ్రమిస్తూ, ముస్లింల బాలికలకు ఆత్మగౌరవంతో సమానమైన ఉర్దూ పాఠశాల నిర్మాణానికి అన్ని తానై నడిపిస్తున్న " ఖాదర్ భాషా " స్వయంగా వెళ్లి అభినందించడం జరిగింది.ప్రతి ఒక్క ముస్లిం మైనారిటీ సోదరీ సోదరీమణులు వారి మానవ హక్కుల కొరకై అవసరమైతే పోరాటాలు చేసిన సరే దీటుగా ప్రతిఘటించాల్సిందిగా ముస్లింల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు షేక్ మొహమ్మద్ రఫీ, జిల్లా అధికార ప్రతినిధి ఎం ఆర్ కే భాష ,జిల్లా సెక్రటరీ పఠాన్ సర్దార్ ఖాన్ ముస్లిం సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.

# అటు కేటీఆర్, ఇటు రేవంత్ !

మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధికార్యక్రమాలు, కులగణనపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉంది. దీంతో సీఎం ఢిల్లీ టూర్పై తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠత రేపుతోంది. ఇక పార్టీ పెద్దలతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతారు సీఎం రేవంత్‌రెడ్డి. కేంద్రమంత్రులకు కేటీఆర్ ఫిర్యాదుపై ఆయనకుసీఎం కౌంటర్ ఇచ్చే అవకాశం ఉంది. అలాగే రేవంత్‌రెడ్డి ఢిల్లీ పెద్దల భేటీలో ప్రధానంగా మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల ప్రచార సరళిపై చర్చిస్తారని టాక్. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి మరోవారం రోజులు మాత్రమే ఉన్నందున కాంగ్రెస్ పార్టీ వ్యూహంపై ఈసమావేశంలో రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. ఢిల్లీలో పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లనున్నారని తెలుస్తోంది. రెండు రోజుల పాటు ఆయన మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ నేతలు చెప్తున్నారు. ఇప్పటికే ముంబైలో తెలుగువారు ఉండే ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. మరో మూడు, నాలుగుచోట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఉండే అవకాశముంది.

**పలువురు కేంద్ర పెద్దలను కలిసే పనిలో కేటీఆర్**

ఇప్పటికే ఢిల్లీలో పర్యటిస్తున్న కేటీఆర్ పలువురు కేంద్ర పెద్దలను కలిసే పనిలో ఉన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రి ఖట్టర్‌కు కేటీఆర్ ఫిర్యాదు చేశారు. అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయంటూ కంప్లైట్ ఇచ్చారు కేటీఆర్. సీఎం రేవంత్ బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి అర్హత లేకున్నా టెండర్లు కట్టబెట్టారని అమృత్ 2.%ూ% ప్రాజెక్ట్‌లో తెలంగాణకు కేటాయించిన 8వేల 888 కోట్ల పనులపై విచారణ జరిపించాలని కేంద్రమంత్రిని కోరారు కేటీఆర్. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి ఖట్టర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. మరి కేటీఆర్ ఫిర్యాదుపై కేంద్రమంత్రి ఏవిధంగా స్పందిస్తారో చూడాలి.

**ముంబయిలో కేంద్రమంత్రి టీబీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి**

మరోవైపు కేంద్రమంత్రి, టీబీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సైతం ఔట్ ఆఫ్ స్టేషన్ ఉన్నారు.మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం కోసం ముంబై చేరుకున్నారు కిషన్‌రెడ్డి. ఇవాళ మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు కేంద్రమంత్రి. ముంబయిలో మొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారం చేసిన ప్రాంతాల్లో కిషన్‌రెడ్డి కూడా ప్రచారం నిర్వహించనున్నారు. రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్ పై కౌంటర్ ఇవ్వనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటికే తమప్రభుత్వంఅమలు చేసిందంటూ రేవంత్‌రెడ్డి ప్రచారంలో చెప్పిన క్రమం లో సీఎం వ్యాఖ్యలను ముంబయి వేదికగా ఖండించనున్నారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఫైయిల్ అయిందని ఆపార్టీ హామీలను నమ్మి తెలంగాణ ప్రజలు గోసపడుతున్నారంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఘాటైన విమర్శలు చేసే అవకాశం లేకపోలేదు. ఇలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీబీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రానికి చెందిన మూడు పార్టీల ముఖ్యనేతలు ఔట్ ఆఫ్ స్టేషన్‌గా తెలంగాణ రాజకీయాలు చేయడం ఆసక్తి రేకిస్తున్నాయి.

# కేటీఆర్‌ను బీజేపీ కాపాడుతుందా?

మొదటిపేజీ తరువాయి..

విచారించాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి గవర్నర్ కు ప్రభుత్వం నుంచి లేఖ రాసింది. అయితే గవర్నర్ ఇందుకు సంబంధించి అటార్నీ జనరల్ కు లేఖ రాశారు. అటార్నీ జనరల్ సూచన ప్రకారం గవర్నర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లుగానే అటార్నీ జనరల్, గవర్నర్ నడుచుకుంటారన్న ప్రచారం సాగుతోంది. అటార్నీ జనరల్ గవర్నర్ కు ఈ కింది మూడు సూచనల్లో ఏదో ఒకటి ఇచ్చే అవకాశం ఉంది.

1. విచారణలో అప్పటి మంత్రులను పక్కన పెట్టాలని.
2. నిధుల మళ్లింపులో బిజినెస్ రూల్స్ ను బ్రేక్ చేయలేదని.
3. కేటీఆర్ పై విచారణ జరపొచ్చు.

**అలా చేస్తే కేటీఆర్ కు బిగ్ రిలీఫ్..**

మొదటి రెండు సూచనల్లో ఏదో ఒకటి ఇచ్చినా కేటీఆర్ కు బిగ్ రిలీఫ్ దొరుకుతుంది. ఆయనపై విచారణ ఇక ఉండదు. దీంతో కేటీఆర్ ఈ కేసు నుంచి దాదాపు బయటపడినట్లే అవుతుంది. బీఆర్ఎస్ నేతలు ఆరోపించినట్లు బీజేపీ పెద్దలను నిజంగానే రంగంలోకి దిగి అటార్నీ జనరల్, గవర్నర్ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తే ఇది సాధ్యం అవుతుందన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా సాగుతోంది. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందటూ గతంలో జరిగిన చర్చను ఇప్పుడు గుర్తుకు చేసుకుంటున్నారు. కవిత జైలులో ఉన్న సమయంలో వచ్చిన మీడియా కథనాలను ప్రస్తావిస్తున్నారు. ఆ మీడియా కథనాల్లో పేర్కొన్నట్లుగానే కవితకు బెయిల్ వచ్చిందని ఇప్పుడు కేటీఆర్ కు కూడా బీజేపీ హెల్ప్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఇదే జరిగితే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదా పొత్తు అంశం మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. అలా కాదని కేటీఆర్ పై విచారణ జరపొచ్చని అటార్నీ జనరల్ గవర్నర్ కు సూచిస్తే అది కేటీఆర్ కు, బీఆర్ఎస్ కు బిగ్ షాక్ ఇచ్చే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఈ కేసులో ఏసీబీ మరింత దూకుడుగా వెళ్లే అవకాశం ఉంది. దీంతో కేటీఆర్ దాదాపుగా అరెస్ట్ అయ్యే అవకాశం ఉంది.







# ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌ను కలిసిన కలెక్టర్

**ఖమ్మం నీలగిరి వార్త :**

జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్ లను జిల్లా కలెక్టర్ మంగళవారం ఎన్ఎస్పీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పూలమొక్క, మెమోంటో అందించి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వారికి స్వాగతం పలికారు.



# ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపి.

**నీలగిరి వార్త ప్రతినిధి ఖమ్మం :**

మంగళవారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఖమ్మంలో పర్యటించారు ఆయనతోపాటు సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్ లు కూడా పాల్గొన్నారు. అంతకుముందు వారిని ఎన్ఎస్పీ అతిథి గృహంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి స్వాగతించారు.

# హరీశ్, కేటీఆర్‌కు మోదీ గిఫ్ట్!

మొదటిపేజీ తరువాయి..

రూ.1100 కోట్ల నిధులతో ఈ నేషనల్ హైవేను కేంద్ర ప్రభుత్వం నిర్మించనుంది.ఇందుకు సంబంధించి ఇప్పటికే డీపీఆర్ సైతం పూర్తి అయినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాల నుంచి సమాచారం. నూతనంగా నిర్మించనున్న దుద్దెడ, సిద్దిపేట, సిరిసిల్ల రూట్లో త్వరలోనే భూసేకరణను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ వర్గాల నుంచి సమాచారం. సిరిసిల్లలోని బైపాస్ రోడ్లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపం నుంచి ఈ రోడ్డుకు అధికారులు అలైన్మెంట్ ఇచ్చారు.

**ప్రత్యేకత ఏమీ లేదంటున్నబీఆర్ఎస్ బీజేపీ.**

బీఆర్ఎస్ కీలక నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్నఈ రెండు నియోజక వర్గాలు కలుపుతూ చేపట్టబోయే హైవే నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు రావడం తెలంగాణ పాలిటిక్స్ లో తీవ్ర చర్చనీయాంశం అయిన నేపథ్యం. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు మాత్రం దీనికి ప్రత్యేకత ఏమీ లేదని చెబుతున్నారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పుడు ఢిల్లీలో ఉన్నారు. అమృత్ స్కీమ్ టెండర్లలో రేవంత్ తన బావమరిది సృజన్ కు లబ్ధి చేశాడని ఆయన కేంద్రానికి ఫిర్యాదు చేశారు. మరో వైపు కేసుల నుంచి కాపాడుకోవడానికే కేటీఆర్ ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలుస్తున్నాడని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

# అన్నివర్గాలకు రేవంత్ వెన్నుపోటు!

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా మీడియాతో మాట్లాడారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వచ్చి అబద్ధాలను చెప్పారన్నారు. ఆరు గ్యారెం టీలు, 420 సబ్ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ తర్వాత ఎలా మోసం చేస్తోందో? మహారాష్ట్ర ప్రజ లకు వివరించేందుకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడిగా మీ ముందుకు వచ్చానని అన్నారు. ఇచ్చిన హామీల్లో 99% ఇంకా ప్రారంభం కాలేదని చెప్పారు.

**అబద్ధపు మాటలతో అన్ని వర్గాలకు వెన్నుపోటు**

రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని కిషన్‌రెడ్డి చెప్పారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ జోడీ.. తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో.. అదే తరహాలో మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఎవరూ నమ్మొద్దని చెప్పారు.తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని, తెలంగాణ లో ఆర్ ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నాయని తెలంగాణలో పూర్తిగా అధికార దుర్వినియోగం జరుగుతోందని చెప్పారు. తెలంగాణలో గెలిచిన తర్వాత దేశంలో ఏ ఎన్నికలు జరిగినా తెలంగాణ సర్కారు నుంచి డబ్బులు తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చుపెడుతున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని భావిస్తే రాహుల్ గాంధీకి సవాల్ చేస-ున్నా! ముంబై ప్రెస్ క్లబ్ లో చర్చకు సిద్ధమా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdulapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLICATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/01957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
బుధవారం 13-11-2024




# 19న స్వర్గీయ పులి శేషయ్య స్మారకసభ

## రంగస్థలం పురస్కార తృతీయ వార్షిక నాటకోత్సవాలు

బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

ఈనెల 19వ తేదీన మిర్యాలగూడ లోని హౌసింగ్ బోర్డ్ నందు కలిగిన వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో కి శే .పులి శేషయ్య స్మారక రంగస్థల పురస్కార తృతీయ నాటకోత్స వాలు- 2024 నిర్వహించబడతాయిని మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమం19 తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల కు ప్రారంభమవుతుందని తెలిపారు. ముందుగాస్వర్గీయ ధరావత్ శివరాం నాయక్ నాటక కళాకారుడి సంతాప సభ జరుపబడునని.ప్రారంభకులు గా మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు వ్యవహరిస్తారని చెప్పారు కార్యక్రమం ప్రారంభం అనంతరం బ్రహ్మరథం అనే నాటకాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాటకానంతరం మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ల రామచంద్రరావు మిర్యాలగూడ ప్రముఖ జ్యోతిష్య, నాటక కళాకారులు పి లక్ష్మీనారాయణ శర్మ, శ్రీ వెంకటేశ్వర నాటక మండలి జాన పహాడ్ అధ్యక్షులు ఎస్కే ముస్తఫా, గుడుగుంట్లాపాలెం బుర్రకథ నాటక మండలి అధ్యక్షులు దొంతకాని వెంకటేశ్వర్లు కు సన్మానం చేయడం జరుగుతుందని వివరించారు. నాటకాలపై అవగాహన ఆసక్తి ఉన్న వాళ్ళందరూ హాజరుకావాలని కోరారు పుర ప్రముఖులు పట్టణ ప్రజలు అందరూ హాజరు కావలసిందిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# నెహ్రూ జయంతి కార్యక్రమంలో పాల్గొనండి : మండల కన్వీనర్ షేక్ ఖాశీం సా

## కాంగ్రెస్ పార్టీలోకి నూతనంగా చేరికలు..

## నియోజకవర్గస్థాయిలో జయంతి వేడుకలు నిర్వహణ..

బ్యూరో ఇంచార్జి(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

భారతదేశం యొక్క మొట్టమొదటి మరియు సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధానమంత్రి,పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ,విజన్ ఉన్న వ్యక్తి.బ్రిటీష్ వారి నుండి స్వాతంత్ర్యం కోసం సుదీర్ఘ పోరాటంలో పాల్గొన్న నెహ్రూ..ఆయన జయంతి సందర్భంగా ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు మండల కన్వీనర్ షేక్ ఖాశీం సా నేతృత్వంలో గురువారం నాడుచాచాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుగును.కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు,అభిమానులు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కోరుతున్నాను.

కార్యక్రమం నిర్వహణ వివరాలు :-



(1) చాచాజీ చిత్రపటానికి పూలమాలలు, నివాళులర్పించడం..
(2) చిన్నపిల్లలతో కేక్ కటింగ్..
(3) చాచాజీని ఉద్దేశించి ప్రముఖుల ప్రసంగాలు..
(4) అనంతరం విచ్చేసిన ప్రముఖులకు తేనేటి విందు..
(5) కాంగ్రెస్ పార్టీలోకి నూతన చేరికలు...
(6) అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో ప్రెస్ మీట్ ..
(7) ముగింపు..

# కార్యకర్తలకు అండగా వుండే పార్టీ వైయస్ఆర్ సిపి పార్టీ

## ఇన్చార్జి బుట్టా రేణుక



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (12 నవంబర్)

ముగతి గ్రామానికి చెందిన వైయస్ఆర్ సిపి గృహ సారథి సత్య రెడ్డి సోమేశ్వరమ్మ, కుమారుడు హరికృష్ణ పార్టీ కార్యాలయం నందు వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక శాలువా కప్పి పోష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ ఆనాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వైయస్ఆర్ సిపి వార్డు కన్వీనర్/గృహ సారదుల శ్రేయస్సు కొరకు 5 లక్షల రూపాయల భీమాని కన్వీనర్/గృహ సారదుల పేరున భీమా చెయ్యడం జరిగిందిని. అందులో భాగంగానే ముగతి గ్రామ వైయస్ఆర్ సిపి గృహ సారథి సత్య రెడ్డి అనారోగ్యంతోహొమృతి చెందిన సత్య రెడ్డి కుటుంబ సభ్యుల ఖాతాలో 5 లక్షల రూపాయలు భీమా నగదు జమ కావడం జరిగిం దని అందుకే సత్య రెడ్డి కుటుంబసభ్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యవాదములు తెలి పారు అని ఆమె తెలియజేశారు .ఈ కార్ర్యమంలో నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు వీరుపాక్షి రెడ్డి, మాజి ఎల్ ఎల్ సి డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి,

# పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సొరంగాల్ని పరిశీలించిన, సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 12.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామము సమీపంలో ఉన్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు మొదటి, రెండవ సొరంగాలను మంగళవారం సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు పరిశీలించారు. వెలుగొండ ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి సొరం గాల పనుల గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇంకా సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, ఎన్. వి.రమణ, తదితరులు ఉన్నారు.

# పెద్ద దోర్నాల్లో గుర్తుతెలియనివ్యక్తి మృతి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్12.



పెద్దదోర్నాల మండలంలోని హొటల్ హరివిల్లు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. సమాచారము తెలిసిన వెంటనే పెద్ద దోర్నాల ఎస్సై వి. మహేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని పోలీసులు తెలిపారు.

# వైద్య సిబ్బందికి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 12.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, డాక్టర్,ఆర్.సాయి ప్రశాం తీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా వైద్యాధి కారులు, డాక్టర్,ఆర్. సాయి ప్రశాంతి, డాక్టర్ ఎం. యాగ్నిక్. లు మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి నీ సందర్శించి స్క్రీనింగ్ చేపట్టాలని అన్నారు. ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించి ఏవైనా అనుమానిత కేసులు ఉంటే వెంటనే వైద్యాధికారి దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఏ.ఎన్.ఎం, ఆశ.మరియు ఎం.ఎల్.హెచ్పి. పి.కలిసి క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే చేయాలన్నారు. వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం, గురువారం ఈ సర్వే తప్పకుండా చేయవలెను అన్నారు. ప్రతి సర్వే రోజు18 సంవత్సరములు నిండిన 30 మంది వివరాలు సేకరించి యాప్ లో చేయ



వలన్నారు. ఏ రోజు సర్వే ఆరోజు ఏఎన్ఎం యాప్ లో అప్లోడ్ చేయవలెను. ఎన్. సి. డి సి డి 3-0, ఏఎన్ఎం ప్రతి అర్హులైన దంపతుల నుండి వివరాలు సేకరించి సిబాక్ వారంలో నిం పవలెనన్నారు. ఎం.ఎల్ హెచ్పి పి. క్లినికల్ (టెస్ట్) అన్ని చేవ లనుఅన్నారు. సర్వే చేసేటప్పుడు టీం సభ్యుల మధ్య అవ గాహన ఉండవలెను అన్నారు. ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్యం( హెచ్డబ్ల్యుసి ) పరిధిలో జరిగే సర్వే కొరకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని తెలిపారు. సర్వే మొదలు పెట్టే ముందు ప్రతిరోజు అన్ని వస్తువులు ఉన్నవో లేవో చూసుకోవాలని తెలియజేశారు. ప్రతి టీం వారమునకు 45 గృహాలు దర్శనం చేసి సరే పూర్తి చేయవలెనని, ప్రతిరోజు గృహములలో 30 కి తగ్గకుండా 18 ప్లస్ వారి ని సర్వే సేవలను అని అన్నారు. సేకరించిన వివరాలు ఏఎన్ఎం హెల్త్ యాప్ లో అప్లోడ్ చేయ వలెను వివరించారు. సర్వే చేసేటప్పుడు పై వస్తువులతో,పాటు టార్చ్ లైట్, బయో మెడికల్ వేస్ట్ డిస్పోజబుల్ బ్యాగ్స్, గ్లోవ్స్, మాస్క్, గాస్ ఫుల్ చార్జీ మొబైల్స్,హెల్త్ ఎడ్యుకేషన్ పాంప్లెట్ ఉండవలెను , అని వైద్య సిబ్బందికి వైద్యాధికారులు డాక్టర్, సాయి ప్రశాంతి, డాక్టర్, ఎం.యగ్నిక్, వివరించారు.ఈ కార్యక్ర మంలో సి హెచ్.ఓ. పి మంత్ నాయక్,( సూపర్వైజర్ ). ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల ఐక్యతతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలి



మంత్రాలయం నీలగిరి వార్త (12 నవంబర్)

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఐక్యమత్యంతో ఏర్పాటు చేసుకోవాలని దళిత ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు ఆరె కంటి దేవదాస్ , బీఎస్పీ రాష్ట్ర నాయకులు మంచాల లక్ష్మీనారాయణ, బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం అమరేష్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసప్ప, పేర్కొన్నారు. అనంతరం మంత్రాలయం నియోజక వర్గం,కోసిగి మండలం, సాతునూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం ఏర్పాటు కోసం సాతనూరు గ్రామస్తులందరూ ఐకమత్యంతో విగ్రహం ఏర్పాటు చేసుకొని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొన సాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గడ్డం హుసేని బీఎస్పీ మంత్రాలయం నియోజక వర్గం ఇన్చార్జి జాలవడి సామెల్,ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గప్ప, నరసప్ప. సాతనూరు గ్రామం మాజీ సర్పంచ్ గోపాల్, హనుమయ్య, ప్రభు, ఈరన్న, హనుమంతు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 12.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, యడవల్లి, గంట వానిపల్లి, గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ మిరప, బత్తాయి, పంటలను సందర్శించి రైతులకు సస్య రక్షణ, చర్యల గురించి రైతులకు తెలియ జేశారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ద్రవ జీవామృతం తయారు చేసి రైతులకు చూపించడం జరిగింది. రైతులందరూ తప్పనిసరిగా ద్రవ జీవామృతం వాడాలన్నారు. రసాయనిక మందుల కంటే, ద్రవ జీవామృతము బాగా పనిచేస్తుందని రైతులకు తెలియజేశారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం, గురించి రైతులకు వివరించారు. ఈ పంట నమోదు గురించి రైతులందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద దోర్నాల




మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ.మల్లికార్జున్ రెడ్డి, ఏ ఈ ఓ, వి హెచ్ ఎ. సంధ్య భాయ్, కర్ర.రాములు, ఆనంద రావు, శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ బాలిక మనీస్వర్ రెడ్డికి ఆర్థిక సాయం అందించాలి

## సిపిఎం కేంద్ర పాలిటీ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులకు విన్నత పత్రం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 12.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మనీశ్వర్ రెడ్డి తల్లి తండ్రి అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. మనేశ్వర్ రెడ్డి తల్లి తండ్రి లేని అనాధ బాలిక. ఆర్థిక సాయం కొరకు ప్రభుత్వా నికి, జిల్లా కలెక్టర్‌కు, మార్కాపురం సబ్ కలెక్టర్కు, పెద్ద దోర్నాల తాసిల్దార్ కు వినత పత్రాలు సమర్పించిన ఎటువంటి ఆర్థిక సాయం అందలేదని ఆ బాలిక ఆవేదనతో, కొత్తూరు గ్రామం వద్ద ఉన్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును సందర్శించేందుకు వచ్చిన సిపిఎం కేంద్ర పొలిటి బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులుకు మార్కాపురం లో కలిసి ఆర్థిక సాయం అందించేందుకు, సహాయం చేయమని సిపిఎం జిల్లా కార్యదర్శి అనీఫ్ తో మార్కాపురం టౌన్ సెక్రెటరీ సోమయ్య తో, తిరుపతి రెడ్డి తో కలిసి వినత పత్రాన్ని మంగళవారం ఇచ్చారు.




# ఘనంగా కార్తీక ఏకాదశి పూజలు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 12.

పెద్దదోర్నాల మండలం వై చర్లపల్లి, మోట్ల మల్లికార్జునపురం నందు వెలసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కి కార్తీక మాసం ఏకాదశి శుభ సందర్భంగా మల్లికార్జున స్వామి కి భక్తులు రుద్రాభిషేకం, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారి అశ్విని కుమార్ భ్రమరాంబికా దేవికి కుంకు మార్చనలు, వేదమంత్రాలతో మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిపూజలు చేశారు.

# బీజేవైఎం న్యాల్కల్ మండల అధ్యక్షుడిగా విష్ణు నియామకం



జహీరాబాద్ నీలగిరి వార్త 12:

జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం బీజేపీ మండల అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాల్కల్ మండల బిజెవైయం అధ్యక్షుడిగా సునార్ విష్ణు ని నియమించినట్లు తెలిపారు. ఈ నియమక పత్రాన్ని బిజెపి నాయకులు గొల్ల భాస్కర్, ఓబిసి జిల్లా అధ్యక్షులు, బిజెపి మండల అధ్యక్షలు ఓంకార్ యాదవ్ ల చేతుల మీదుగా విష్ణు కి అందజేశారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను బిజెవైయం మండల అధ్యక్షులుగా నియమించిన నాయకు లందరికి పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లేష్ గంగ్వార్, రాహుల్ పాలింకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర

## ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని

జహీరాబాద్ నీలగిరి వార్త 12:

జహీరాబాద్ మండలం కొత్తూరు(బి) గ్రామం లోని జెడ్పి ఎచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం టీ షర్ట్, ఐడెంటీ కార్డు, బెల్ట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవాటు చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. అప్పుడే దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు నాగేష్, సిద్దన్న, బాబు, భాస్కర్, ప్రసాద్ బాబు, తారా బాయి, సునీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వాసవి కాలనీలో కోతుల బెడద

**కేబుల్, ఇంటర్నెట్ వైర్లను తెంపుతున్న కోతులు..డిష్ యాంటినాల ధ్వంసం**

**మున్సిపాలిటీ అధికారులు కోతులను పట్టించాలని కోరుతున్న కాలనీ వాసులు**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డులో వాసవి కాలని నందు కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలో చెట్ల మీదకు కోతులు గుంపులుగా చేరి కేబుల్, ఇంటర్నెట్ తీగలను తెంపుతున్నాయని, డిష్ యాంటినాలను ధ్వంసం చేస్తున్నాయని అన్నారు. ఇంట్లోకి ప్రవేశించి మనుషులను గాయపరుస్తున్నాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. కోతుల సమస్య నుండి తమను కాపాడాలని, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి కోతులను పట్టించాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ సభ్యులు నల్లపాటి రమేష్, కుక్కడపు శౌరి, కస్తూరి నవీన్, కందిమళ్ల శంకర్, యామా రవి, నల్లపాటి ప్రశాంత్, గుమ్మడవెల్లి సత్యనారాయణ, భోనాల వెంకటేశ్వర్లు, యామా సందీప్, తల్లాడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

**ఇసునూరు దొరలపై తిరుగుబాటు చేసిన చరిత్ర దొడ్డి కొమురయ్యది..**

**ఏకే 47 గన్ను కంటె విలువైనది ఓటు అనే వజ్రాయుధం..**





మునుగోడు, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 12:

గ్రామాలలో పెత్తందారుల ఆగడాలను అణిచివేసేందుకు ఇసునూరు దొరలు పెట్టే హింసలకు దొడ్డి కొమరయ్య తిరుగుబాటు చేసిన తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్ , మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ , ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్ అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంను డోలు చప్పులతో భారీ ర్యాలీ నిర్వహించి ఆవిష్కరణ చేశారు అనంతరం చండూర్ రోడ్ లోని సత్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్ అధ్యక్షతన జరిగిన 5వ, వార్షికోత్సవ సభలో వారు అమరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చట్టసభలలో అడుగు పెట్టాలంటే సభలు పెడితే సరిపోదు, ఏకే 47 గన్ను కంటే విలువైన "ఓటు" అనే వజ్రాయుధాన్ని అమ్ముకొని చట్టసభలలో అడుగు ఎలా పెడతారని ప్రశ్నించారు. దొడ్డి కొమరయ్య చేసిన పోరాటాన్ని కులాలకి అంకితం చేయకుండా ఆయన ఆశయ సాధన కోసం కురుమ కులస్తులు కచ్చితంగా పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జెండాలు మోసి పార్టీల కోసం పనిచేసుడు మన వంతు అయితే పదవులతో దొరలు గద్దెనెక్కుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గొర్ల పెంపకదారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ , పాల్వాయి స్రవంతి , కోనపురి కవిత , కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నరసింహ, కంకల శ్యామ్, మందుల సత్యం , బండారి శంకర్ , బండారు శ్రీనివాస్ , మందుల పాండు, జిల్లా అధ్యక్షులు రావుల ఐలయ్య, మల్లేష్, సత్తయ్య, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 12



మునగాల: మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిర్ర సైదులు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది. ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు తాడువాయి పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్రాక్టర్‌తో వడ్లను అన్లోడ్ చేస్తుండగా 11 కెవి విద్యుత్ తీగలు ట్రాక్టర్ ట్రక్కుకి తగిలి సిర్ర సైదులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.

# 16న కీర్తిశేషులు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ

**ముఖ్య అతిథి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**అతిథిగా అఖిలభారత మార్కండేయ పద్మశాలి నిత్య అన్నదాన సత్రాల మార్గదర్శకులు**

**చిలువేరు కాశీనాథ్ మహిళలతో సమావేశం**

**ఇంటింటా బొట్టు పెట్టి ఆహ్వానించాలి**

**వివిధ బాధ్యతలను మహిళలకు అప్పజెప్పిన పద్మశాలి సంఘం**





దేవరకొండ నీలగిరి వార్త

స్వాతంత్ర సమరయోధుడు మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు కొండ లక్ష్మణ్ బాపూజీ కౌంస్య ఆవిష్కరణ ఈనెల16 శనివారంస్థానిక చేనేత సహకార సంఘం భవనం ముందు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవరకొండ పద్మశాలి సంఘం అధ్యక్షులుశిరందాసు కృష్ణయ్య తెలిపారు.ఆవిష్కరణను పురస్కరించుకొని మంగళవారం స్థానిక కోదండ రామాలయంలో మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంటికి బొట్టు పెట్టి మహిళలు టీం గా వెళ్లి సమీకరణ చేయాలని తెలిపారు. మహిళలకు యువతకు వివిధ బాధ్యతలను అప్పగిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు, శ్రీశైలం భద్రాచలం తిరుపతి అన్నదాన సత్రం సభ్యులు ఏలే యాదయ్య, దేవరకొండ పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు ,లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, మార్కండేయ స్వామి దేవాలయ గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్, కోశాధికారి చేరిపల్లి యల్లయ్య, పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి ముశిని అంజన్ ,చేరిపల్లి బాలరాజు, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు పున్న శైలజ, తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి సిరందాసు శివ పార్వతి , పోపా అధ్యక్షులు పగిడిమర్రి సత్యమూర్తి, మాకం చంద్రమౌళి, పగిడిమర్రి సాయి చంద్ర ,పగిడిమర్రి విశ్వం గాజుల వినయ్, పున్నవెంకటేష్, దాసుపత్రి జగదీశ్వర్ ,గంజి కృష్ణయ్య యాదమ్మ, సిరందాసు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం దీపోత్సవం

**కార్తీక మాసంలో ఆకాశదీపం చూసినవారికి అదృష్టం**

**దేవాలయ ధ్వజస్తంభానికి ఆకాశ దీపాలు**

**భారీగా హాజరవుతున్న భక్తులు**

**దేవాలయంలో దైదిప్యమానంగా కార్తీక దీపోత్సవం**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా మంగళవారం కార్తీక దీపం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు .అనంతరం సాయంత్రం 6 గంటలకు దేవాలయ ప్రాంగణం వద్ద ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ స్పందన వస్తుందని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ విజయవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు మాసమంతా ఆకాశ దీపతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిరాల రాజ రత్నం అరుణ, పులిజాల వెంకటేశ్వర్లు స్వాతి పున్న వెంకటేష్ నేత, ఆలయ అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణ కోసం మహిళల ప్రచారం



**ఇంటింటా బొట్టుపెట్టి ప్రచారం**

**విగ్రహ ఆవిష్కరణ ఆహ్వానిస్తున్న పద్మశాలి సంఘం మహిళలు**

దేవరకొండ నీలగిరి వార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తెలంగాణ జాతిపిత దివంగత కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ కాంస్య విగ్రహ ఆవిష్కరణను దేవరకొండ పట్టణం లోని చేనేత సహకార సంఘం భవనం ముందు ఏర్పాటు చేస్తున్నట్లు పద్మశాలి సంఘం మహిళా నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఖిల్లా బజార్ ,ముత్యాలమ్మ వీధి, సుభాష్ రోడ్ తదితర వార్డులలో మహిళలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు రావాల్సిందిగా ఆహ్వానించారు..ఈ సందర్భంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పున్న శైలజ తెలంగాణ చేనేత ఐక్యవేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తిరందాసు శివపార్వతీయులు మాట్లాడుతూ తెలంగాణ జాతి గర్వించదగిన గొప్ప బీసీ నాయకుడు కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆయనకు నివాళులు అర్పించిన వాళ్ళము అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనం చంద్రకళ, గంజి యాదమ్మ ,పులిజాల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే క్రీడాకారులకు సత్కారం



దేవరకొండ నీలగిరి వార్త

ఈనెల 10న హైదరాబాదు రంగారెడ్డి జిల్లా అకాడమీ హైలెట్ స్కూల్ గ్రౌండ్ ఇంజాపూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్లో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు 7 మెంబర్స్ వెళ్లగా అందులో అండర్ 14 ఇయర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో1 సమన్వి సాయి 2 ప్రశాంత్, ఇద్దరూ గోల్డ్ మెడల్ సాధించినారు. అండర్ 17 ఇయర్స్ విభాగంలో1 %వీ% కిట్టు,2 %+% రాజు ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు అధ్యక్షుడు ఎన్విటి గెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్స్, సర్టిఫికెట్స్ మెడల్స్ సభ్యులతో కలిసి అందజేసి అభినందనలు తెలియజేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలలో ముందుంటుందని, దేవరకొండ నియోజకవర్గం లో వజ్రం లాంటి క్రీడాకారులు ఉన్నారని కానీ వారికి సరైన క్రీడాస్థలం లేకపోవడం దురదృష్టకరమని ఇండోర్ అవుట్ డోర్ స్టేడియాలు అందులో అందుబాటులోకి వస్తే ఎంతోమంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని, క్రీడాకారుల భవిష్యత్తు బాగుపడుతుందని దానికోసం ప్రతి ఒక్కరూ ముందుండాలని ఈ సందర్భంగా వారున్నారు. శ్రీనివాస్, బాలు కోచులని అభినందించారు. కరాటే శిక్షణ అనేది ఇప్పుడున్న సమాజంలో మహిళలకు చాలా అవసరమని వారికి రక్షణగా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, సముద్రాల వెంకన్న, వేణుగోపాల చారి, మాకం మహేష్, నాగరాజు, మల్లేష్, జగదీశ్వర చారి, కృష్ణ , డాన్స్ మాస్టర్ జగన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలని ప్రచారం

**16న శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ బాపూజీగా పిలువబడుతున్న బలహీన వర్గాల నాయకుడు చేనేత సహకార సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కెరటం కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ ఈనెల 16 శనివారం స్థానిక చేనేత సహకార సంఘం వద్ద పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరిస్తున్న సందర్భంగా మంగళవారం పట్టణం లోని పద్మశాలి వ్యాపారస్తులకు కరపత్రలో అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు, భద్రాచలం నిత్య అన్నదాన సత్రం కార్యనిర్వాహక కార్యదర్శి ఏలే యాదయ్య, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, భక్త మార్కండేయ స్వామి దేవాలయ గౌరవాధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, మార్కండేయ స్వామి దేవాలయం కోశాధికారి చేరుపల్లి యల్లయ్య, లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ,ఇన్చార్జి ప్రింట్ మీడియా ముష్ని అంజన్, పోప అధ్యక్షులు పగిడిమర్రి సత్యమూర్తి,వనం బిక్షమయ్య, పగిడిమర్రి విశ్వం, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్లకు తగు సమాచారం ఇవ్వాలి : శ్రీనివాస్ ,కమీషనర్



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మీ ఇంటికి వచ్చేటువంటి ఎన్యుమరేటర్లకు వారు అడిగిన దానికి సరైన సమాచారం ఇచ్చి సర్వే విజయవంతానికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం రోజున పట్టణంలో ని వివిధ వార్డు లలో సర్వే జరుగుతున్న తీరుని పరిశీలించారు. మీ ఇంటి వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు ఆధార్, రేషన్ కార్డ్, పట్టాదార్ పాస్ బుక్ నెంబర్లు తెలపాలన్నారు. ఎవరు కూడా ఎటువంటి జిరాక్స్ కాపీలు ఇవ్వనవసరం లేదని, అడిగిన సమాచారం తెలియజేస్తే సరిపోతుందని అన్నారు. సర్వేలో భాగంగా మీ ఇంటి ముందు స్టిక్కర్ వేయకుంటే లేదా స్టిక్కర్ వేసే సమయంలో మీరు అందుబాటులో లేకుంటే సంబంధిత వార్డ్ ఆఫీసర్ కు తెలియజేస్తే వారు ఎంట్రీ చేస్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యారావు, డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, ఏం.డీ. గౌసుద్దీన్, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ , మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## అదిలాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ పర్యటన










కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రానికి చెందిన యూ టర్న్ స్కూల్ ప్రిన్సిపాల్ , ఆత్మీయ సోదరుడు అల్లం సాయికృష్ణ తండ్రి మరణించిన విషయాన్ని తెలుసుకుని ఆయన కుటుంబాన్ని పరామర్శించినారు. ఆ తర్వాత ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లోని పాత్రికేయ మిత్రులు మరియు ముఖ్యులను కలిసి వారితో సమావేశం జరిపారు మరియు అదిలాబాద్ జిల్లా సొనాల గ్రామంలోని పట్టభద్రులను మర్యాదపూర్వకంగా కలిసి వారితో మాట్లాడారు. రేపటి కోసం మీ సంపూర్ణ మద్దతుతో నిజమైన నిస్వార్థమైన సేవ మరియు సమస్యల పరిష్కారానికై పాటు పడతానని తెలిపారు.

## పోలీస్ మోటార్ వాహనాల మరియు మోటార్ సైకిల్‌ల యొక్క స్పేర్ పార్ట్స్ బహిరంగ వేలం

జిల్లా ఎస్.పి.శ్రీమతి సింధు శర్మ ఐ.పి.ఎస్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, కామారెడ్డి జిల్లా లోని వినియోగానికి పనికి రాకుండా పడి ఉన్న పోలీస్ మోటార్ వాహనాల మరియు మోటార్ సైకిల్ యొక్క టైర్లు, ట్యూబులు, ఇంజన్ ఆయిల్, బ్యాటరీలు మరియు ఇతర సామాగ్రి, జిల్లా ఎస్.పి. నియమించిన బహిరంగ వేలానికి సంబంధించిన కమిటీ ఆధ్వర్యంలో తేదీ: 20-11-2024 (బుధవారం) రోజున ఉదయం సమయం 11:00 జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వాటర్ - కామారెడ్డి బహిరంగ వేలం పాట వేయబడును.ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొని, వేలం పాట ద్వారా స్క్రాప్ గా స్వాధీనం చేసుకున్న వారు వేలంపాట డబ్బులు చెల్లించి తీసుకోవాలని తెలిపారు.

బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునేవారు, వారికి సంబంధించిన ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డులు( కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆమోదం పొందినది) మరియు ఇతర వివరాలు గల పత్రాలు వారి వెంట తీసుకొని రాగలరు. ఇతర వివరాల కోసం (ఆర్.ఎస్.ఐ) .పి,బాలరాజు (8712686114) లను సంప్రదించాలని సూచించారు.

## గ్రూప్ - 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ - 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే పరీక్షలకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కామారెడ్డి పట్టణంలో 20 కేంద్రాలలో 8268 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతీ కేంద్రంలో సి.సి.కెమరాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. అన్ని కేంద్రాలను పోలీసు అధికారులు ముందస్తుగా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. కేంద్రానికి ప్రహారీ గోడ లేనట్లయితే అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటుతో పాటు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించే ముందు వారిని క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని, మగ, ఆడ అభ్యర్థులను విడివిడిగా వెరిఫై చేయాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో సి.సి.కెమెరాలు, ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ టీమ్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే పరీక్షకు నాలుగు రూట్లలో జాయింట్ రూట్ అధికారులతో విట్ చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఇన్విగిలేటర్లను నియమించుకోవాలని తెలిపారు. ఈ నెల 14 న శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు సమయానుకూలంగా పరీక్షకు ముందు, పరీక్ష అనంతరం ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ సెంటర్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఏ.ఎన్.ఎం. లను నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. అభ్యర్థులు టి జి పి ఎస్ సి పోర్టల్ నుండి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అలాగే కేంద్రాల్లో ఎలాంటి పోస్టర్లు, హోర్డింగ్స్, ప్రచార సామాగ్రి లను తొలగించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల నిర్వహణ సమయంలో మూసివేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష హాలులోకి ఎవరిని కూడా సెల్ ఫోన్ అనుమతించబోమని, కేవలం చీఫ్ సూపరింటెండెంట్‌లకు మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి అర గంట ముందే హాజరు కావాలని, సెల్ ఫోన్, క్యాలికులేటర్, ఎలక్ట్రానిక్ గూడ్స్, గాడ్జెస్ లను, ఎలాంటివి పరీక్ష హాలులోకి అనుమతించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలను సాఫీగా ఎలాంటి మాల్ ప్రాక్టీసు కు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ , అదనపు ఎస్పీ కే.నరసింహ రెడ్డి, డిఎస్పీ నాగేశ్వర్ రావు , రీజనల్ కో ఆర్డినేటర్ కే.విజయకుమార్, ఇన్చార్జి మున్సిపల్ కమీషనర్ వేణు గోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జడ్పీ సిఈఓ చందర్, డి.ఈ. ఒ. రాజు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి..

**మద్దతు ధర రాక రైతులు తమ పంటను దళారులకు అమ్ముకుంటున్న గడ్డుకాలం..**

**ప్రజలు ఏం కోల్పోయారో చెప్పేందుకు నేను రెడీ..**

**ఏం పొందారో చెప్పేందుకు సిద్ధమా.. రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు చాలెంజ్..**




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడలో మాజీమంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్..

దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజలు ఎంతో భక్తితో వేములవాడ రాజరాజేశ్వరస్వామిని కొలుస్తారని రాజన్న మీద ఓట్టు పెట్టి రేవంత్ మాట తప్పాడని బిఆర్ఎస్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. వేములవాడ రాజన్న దర్శనం అనంతరం మంగళవారం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీ నరసింహారావు నివాసంలో మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. పాలకుడే పాపం చేస్తే ఆ రాష్ట్రానికి అరిష్టం పడుతుంది.. ప్రజలకు శాపంగా మారుతుందని తెలిపారు. అందుకే రేవంత్ చేసిన పాపం ప్రజలకు శాపం కావద్దని వేములవాడ రాజన్నకు మొక్కుకున్నానని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం చేయాలని వేడుకున్నానని చెప్పారు పంద్రాగస్టులోపు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు పంటలకు మద్దతు ధర రాక అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

పౌరసరఫరాల శాఖ మంత్రిగా గంగుల కమలాకర్ ఉన్నప్పుడు, బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణలో రైతులకు పండించిన వడ్లకు బోనస్ ఇచ్చామని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టిండని యాసంగి పంటకు అయినా రైతుబంధు ఇచ్చేలా చూడాలని దేవుణ్ని కోరుకున్నానని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మాట తప్పిన రేవంత్ రెడ్డి భయం లేదు భక్తి లేదన్న అనుమానం కలుగుతుందని వ్యాఖ్యానించారు.

ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని ఎన్నికల ముందు చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పారని హరీశ్‌రావు అన్నారు రూ.2లక్షలకు పైగా రుణం ఉన్న వాళ్లు పై డబ్బు ఎందుకు కట్టాలి ఆ డబ్బు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తానన్న నిబంధన ఏంటని ప్రశ్నించారు. నువ్వు చేసిన తప్పునకు రైతులకు ఎందుకు శిక్ష వేస్తున్నావని నిలదీశారు పాక్షికంగానే రుణమాఫీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 31 రకాల కారణాలు చెప్పి సగానికి పైగా రుణమాఫీ చేయలేదని విమర్శించారు తక్షణమే రుణమాఫీ చేసి దేవుడి దగ్గర చెంపలు వేసుకోవాలని సూచించారు కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు ప్రత్యేక రాష్ట్రం లేదు నువ్వు సీఎం అయ్యేవాడికి కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ అన్న మాటల్లో తప్పేముందని నిలదీశారు. మీ పాలనలో ప్రజలకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. ఈ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో చెప్పడానికి రెడీ ఏం పొందారో చెప్పడానికి నువ్వు సిద్ధమా అని సవాలు విసిరారు అప్పులు రైతుల సమస్యలు ఆస్పత్రులు తాగు నీరు సాగు నీరు కరెంటు విద్య వైద్యం ఇలా అన్ని అంశాల్లో చర్చ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు రాష్ట్రంలో 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని హరీశ్‌రావు తెలిపారు కొవిడ్ సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని కానీ మీ పాలనలో ఇప్పటికీ రైతుబంధు పడటం లేదని అన్నారు. పోలీసులే తమ పోలీసులు కొట్టేలా చేశావని పేర్కొన్నారు నేతన్నలు ఆత్మహత్యల పాలు చేస్తున్నావని అశోక్ నగర్ లో నిరుద్యోగ యువతను వీపులు పగిలేలా కొట్టారని దళిత బంధు కోల్పోయారనీ రైతుబంధు కోల్పోయారని గొర్రెలు కోల్పోయారని చేప పిల్లలు కోల్పోయారని ఉద్యోగాలు కోల్పోయారని ప్రభుత్వ ఉద్యోగులు డీఏ కోల్పోయారని శాంతిభద్రతలు జర్నలిస్టులు ప్రశ్నించే హక్కు కోల్పోయారని తెలంగాణ ప్రజలు ప్రశాంతతను కోల్పోయారని అన్నారు. మొత్తంగా తెలంగాణ నెంబర్ 1 స్థానం కోల్పోయిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో తెలంగాన నంబర్ వన్ ఉంటే రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్డు మీదకు వచ్చారని ఆయన తీవ్రంగా విమర్శించారు ఇప్పటికైనా పగ ప్రతీకారం మాని సీనియర్లను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు కేసీఆర్ వందేళ్ల అభివృద్ధి చేస్తే రేవంత్ ఏడాది కాకముందే రాష్ట్రాన్ని వందేళ్ల వెనక్కి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం మీద పరిపాలన మీద దృష్టి పెట్టాలని సూచించారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ దేశపతి శ్రీనివాస్ ఎల్ రమణ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆగయ్య వేములవాడ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ గోలి మహేష్ సిరిగిరి చందు కందుల క్రాంతి కుమార్ తో పాటు తదితరులు ఉన్నారు.

## మహారాష్ట్రలో ఎన్నికల సభలో ప్రచారం నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మహారాష్ట్ర ఎన్నికల రంగంలో పాల్గొని ప్రచారం నిర్వహించి ధర్మాబాద్‌లో జరిగిన సభలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్, ఏఐసీసీ మైనారిటీ సెల్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి, నాందేడ్ ఎంపీ అభ్యర్థి రవీంద్ర వసంత్ రావు చవాన్, నైగావ్ ఎమ్మెల్యే అభ్యర్థి మినల్ నిరంజన్ పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అసత్య ప్రచారం చేస్తుంది. తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం గ్యారెంటీలను పేదలకు అంద జేస్తున్నాం. నిజాలు చెప్పడానికి ఇక్కడికి వచ్చాం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ఎవరికైనా వివరాలు కావాలంటే ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలంలోనే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు.మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దాదాపు 50 లక్షల మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి పొందుతున్నట్లు వెల్లడించారు.మహారాష్ట్రలో కూడా గెలిపివ్వండి గ్యారెంటీ అమలు బాధ్యత రాహుల్ గాంధీ తీసుకుంటారు. దేశంలో అత్యధికంగా మహారాష్ట్ర లోనే ఎక్కువ అన్నదాతల ఆత్మహత్యలు జరిగాయన్నారు. కేంద్ర, మహా రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచి పోయాయని తీవ్రస్థాయిలో విమర్శించారు.నల్లచట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని ప్రధాని మోదీ భావించారని ఫైర్ అయ్యారు.మహాత్మా జ్యోతిరావు పూలే, బాలగాంగధర్ తిలక్, సావిత్రిబాయి పూలే, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ శివాజీ వంటి ఎందరో మహానుభావులు ప్రజల్లో చైతన్యం నింపారని గుర్తు చేశారు.

అటువంటి మహా ప్రజలను మోదీ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ రాష్ట్రానికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులను మోదీ గుజరాత్‌కు తరలించుకొని పోయారని ఆరోపించారు.



## బిబిపేట్ మండలం పెద్దమ్మ ఆలయం కమిటీ అధ్యక్షుడిని సన్మానించిన ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ పెద్దమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన దోమల సిద్ధ రాములు ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు సన్మానం చేయడం అలాగే మాజీ గుడి కమిటీ అధ్యక్షులు ఎమ్మార్ చంద్రం కు కూడా సన్మానం చేయడం ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రైటర్ క్యాషియర్ ప్రచార కార్యదర్శి గుడికంటి నంబల్స్ కు కూడా అందరికీ సన్మానం చేయడం జరిగింది. ఇలాగే పెద్దమ్మ గుడి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం బిబిపేట టౌన్ లో 12 బస్తీల పెద్దమనుషులకు కొత్త కమిటీ ఎన్నుకోవడం వల్ల మన ఓట్లు ఎలాగైనా చీలకుండా ఒకే తాటిపై ఉండి సాధిస్తామని అందరం ఏకతాటిపై ఉండి అచ్చే సర్పంచి ఎంపీటీసీ నామినేషన్ పోస్టు ముదిరాజులకు ఇవ్వాలని ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలపడం జరిగింది.

# ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

**ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
దోమకొండ మండలం సీతారాంపూర్ కేజీబీవీ పాఠశాలను ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్, పాఠశాల పరిసర ప్రాంతాలను, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం కేజీబీవీ సిబ్బంది తమ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

# న్యాయం కోసం పోరాటం



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
మంచిర్యాల జిల్లా మందమర్రి సహారా నిర్వహకులు తనను మోసం చేశారు అంటూ పట్టణానికి చెందిన చిలుక సంజీవ్ కుమార్ ప్రెస్ క్లబ్ వేదికగా మంగళవారం మాట్లాడారు. నిర్వహకుల మాటలు నమ్మి 2014లో రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేసినట్లు అందుకు సంబంధించి బాండ్ పేపర్లు సైతం పొందినట్లు తెలిపారు. రెండు సంవత్సరాల అనంతరం స్టార్ మల్టీ పర్పస్ కొఆప్రేటివ్ సొసైటీ పేరిట పాలసీని మార్పులు చేర్పులు చేసినట్లు మరో మూడు సంవత్సరాల తదుపరి అయిదు లక్షల రూపాయలు వస్తాయని తెలిపినట్లు అన్నారు. నిర్వహకుల కాలయాపన చేయడంతో హైదరాబాద్ లోని జూనల్ కార్యాలయాన్ని సంప్రదించినట్లు చివరకు నిర్వహకుల చేతిలో మోసపోయినట్లు ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు తను మాత్రమే కాకుండా మందమర్రి ప్రజలు పెద్ద సంఖ్యలో బాధితులు ఉన్నట్లు తెలిపారు. ఈ అంశంపై నిర్వహికులను వివరణ కోరగా వారు మాట్లాడుతూ డిపాజిట్లు చేసుకున్న వారికి డబ్బులు దశల వారిగా వస్తున్నాయని అన్నారు.

# బీబీపేట్ కేజీవీబీ ఎస్వో ని సస్పెండ్ చేయాలి

**లి కలెక్టర్ కి భారతీయ విద్యార్థి మోర్చ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ప్రభుత్వ ఉపాధ్యాయులపై నమోదయితున్న ఫోక్సో కేసులపై పూర్తి విచారణ చేపట్టాలని కలెక్టర్ కి భారతీయ విద్యార్థి మోర్చ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిబిపేట్ కస్తూరిబా గాంధీ విద్యాలయం ఎస్వో ని వెంటనే సస్పెండ్ చేయాలి. విద్యార్థులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా పురుగుల అన్నం పెడుతు విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెట్టడం జరుగుతుంది. గతంలో విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తే స్థానిక అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఎలాంటి యాక్షన్ తీసుకోకుండా వారికి సపోర్ట్ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో రాళ్లు పురుగులు వస్తున్నాయని పిల్లలు తల్లిదండ్రులకు అధికారులకు చెప్పితే మీ సంగతి చూస్తాం అంటూ తల్లిదండ్రులను పిల్లలను భయభ్రాంతులకు గురి చేసి బెదిరించడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే ఎస్వో అవినీతిపై పూర్తి విచారణ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.

**పోక్సో కేసులపై పూర్తి విచారణ చేపట్టాలి..**

ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని నెలలుగా విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులకు అరెస్మెంట్ చేస్తూ మానసికంగా ఇబ్బంది పెడుతున్న ఉపాధ్యాయులపై కేసులు నమోదవడం సిగ్గుచేటు అన్నారు. ఉపాధ్యాయులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసే కుట్ర కనిపిస్తుంది అన్నారు. తెలిసి తెలియని పసిపిల్లలతో కొంత ఉపాధ్యాయుడు ఈ విధంగా చేయడం సరైనది కాదని అన్నారు. ఫోక్సో కేసులపై ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులతో కమిటీని ఏర్పాటు చేయాలని ఆ కమిటీని ఉన్నత అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరుతున్నాము. లేనిపక్షంలో ఉపాధ్యాయులకు తగిన గుణపాఠం చెప్తామని భారతీయ విద్యార్థి మోర్చ గా హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అర్బన్ ఖాన్, ఇంచార్జ్ బుల్లెట్, జిల్లా నాయకులు ప్రభాకర్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లు చేయకుండా వేధిస్తున్నారని ఫిర్యాదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:


నిజామాబాద్ అర్బన్ కార్యాలయం సబ్ రిజిస్ట్రార్లు అకారణంగా డాక్యుమెంట్లను చేయకుండా కొర్రీలు పెడుతున్నారని రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రతినిధులు షబ్బీర్ అలీకి ఫిర్యాదు చేశారు. జిల్లాకు వచ్చిన షబ్బీర్ అలీని కలిసి ఈ విషయమై వివరించారు. గత కొద్ది నెలలుగా అర్బన్ సబ్‌రిజిస్ట్రార్లు అన్నీ పక్కగా ఉన్నప్పటికీ.. కావాలనే రిజిస్ట్రేషన్లు పూర్తి చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దీంతో ఎలాంటి లావాదేవీలు జరగట్లేదని షబ్బీర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ విషయమై సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని, ఇబ్బందులకు గురిచేసే అధికారులను హెచ్చరించాలని ఆయన ఆదేశించారు.

# ఏ మొఖం పెట్టుకొని కాంగ్రెసోళ్లు ఉత్సవాలు నిర్వహిస్తారు

**ఏడాది పాలనలో ప్రజలకు ఏం చేశారో సమాధానం చెప్పాలి.?**

**కాంగ్రెస్ నాయకుల జీతభత్యాలు ఆస్తుల వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి.**

**సవాల్ విసిరిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు ఏం చేశారని ఉత్సవాలు నిర్వహిస్తారని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. ఏడాది పాలన లో ప్రజలకు ఏం చేశారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రె సోళ్లు దోపిడీలో బ్రిటిషోళ్లని మించి పోయారని ఎద్దేవా చేశారు. స్కామ్లు, కమిషన్లు, దోపిడిపై ఉన్న శ్రద్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై లేదన్నారు. మంగళ వారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం 26 రోజుల ఉత్సవాలు నిర్వహిస్తాననడం సిగ్గుచేటు అన్నారు. ఏ మొఖం పెట్టుకొని ఉత్సవాలు నిర్వహిస్తారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బోనస్ అందుకొని రైతులు, తులం బంగారం అందుకొని ఆడపిల్లలు, అమలు కానీ హామీలు ఇచ్చి మోసపోయిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొనాల అని ప్రశ్నించారు. రైతులను, యువకులను, ఆడబిడ్డలను, నిరుద్యోగులను, తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. కళ్ళు నెత్తి మీదకు ఎక్కి... సీఎం మాట్లాడుతున్నాడని.. సీఎం మాట్లాడే భాష కాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు.

**సమగ్ర సర్వే పొలిటికల్ డైవర్ట్ కార్యక్రమం**

బిజెపి సమగ్ర సర్వేకు వ్యతిరేకం కాదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజల దృష్టి మళ్లించడానికి సమగ్ర సర్వే కార్యక్రమం చేపట్టారని ఆరోపించారు. ఇది ముమ్మా టికి డైవర్ట్ పొలిటికల్ కార్యక్రమం అన్నారు.హౌసమగ్ర సర్వే పేరిట ప్రజల ఆస్తుల వివరాలు అడుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ నాయకుల జీతభత్యాలు ఆస్తుల వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. ప్రజా పాలనలో ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులు ఎక్కడ అని ప్రశ్నించారు. ఆ దరఖాస్తులు మూసిలో ముంచారా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం సంబరాలు చేసుకునే ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నాగోళ్ళ లక్ష్మీ నారా యణ, మాస్టర్ శంకర్, ఇల్లెం దుల ప్రభాకర్,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వం పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయుడుగా చేస్తున్న ముకేష్ కు ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించిన ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ కు కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో (టీఎస్ మేస) తెలంగాణ స్టేట్ మైనారిటి ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ అధ్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా విద్యవ్యాప్తి కి విశేష సేవలు అందించిన దివంగత నేత భారత దేశ తోలి విద్యాశాఖ మంత్రి మౌలాన అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సం దర్భంగా నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గొన్న మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది ఇందులో శాసన సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చి దిద్ద బడుతుందని అన్నారు తల్లి తండ్రి తర్వాత గురువే పిల్లలకు దైవం లాంటి వ్యక్తి అని అన్నారు గురువు లేకుంటే సమాజం చీకటితో నిండిపోయి అజ్ఞాన అందకారంతో ముందుకు కదలలేని స్థితిలోకి మారిపోతుందని అన్నారు ఈ సమాజానికి ఉపాధ్యాయులే దిక్సూచి ఊపిరి అని అలాంటి ఊపిరిని సన్మానించు కోవడం మన పూర్వజన్మ సుకృతం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వంగ మహేదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నీలగిరి వార్త:

కులగనన సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ గారు సర్వే విజయవంతం చేసుకున్నారు దయచేసి ఎల్లారెడ్డి కాంసెన్సీలో మండలంలో గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి యజమానులు తప్పకుండా సర్వే చేస్తున్న ఎనిమినేటర్ కు సహకరించి విజయవంతంగా ప్రతి ఒక్కరు పూర్తి చేసుకోగలరని మనవి చేసుకుంటున్నాను మీ లక్ష్మణ్ ఠాగూర్ మండల ఉపాధ్య క్షులు మరియు విలేజ్ కమిటీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహణ






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణ కార్యవర్గ సమావేశం బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల భరత్ అధ్యక్షతన పట్టణంలోని 34 వ వార్డు పరిధిలో గల ఆర్యసమాజ్ మందిరంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని 49 వార్డులలో పార్టీ సభ్యత్వ నమోదు చురుకుగా కొనసాగాలని రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా పోటీ చేయాలి అనుకునే వారు తప్పక 100 మంది తో ప్రాథమిక సభ్యత్వం చేయించి క్రియాశీల సభ్యులుగా కావాలని అన్నారు. అన్ని వార్డుల్లో పార్టీ సభ్యత్వం కావాలని అన్నారు. కామారెడ్డి పట్టణంలో 30 వేళ సభ్యత్వం పూర్తి చేయాలని అన్నారు.

# భూమి రిజిస్ట్రేషన్ చేయించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

17 గుంటల భూమికి స్లాట్ బుక్ చేశాను ఎమ్మార్వో రిజిస్ట్రేషన్ చెయ్యను ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటున్నారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామానికి చెందిన మంత్రి భగవాన్ అతని తండ్రి మంత్రి మొగులయ్య చెందిన సర్వే నెంబర్ 856/%దీ%/1లో 17 గుంటల భూమి ఉందని, అట్టి భూమిని నా పేరుపైన చేయగలరని రామారెడ్డి ఎమ్మార్వో ను అడిగినందున, 17 గుంటల భూమికి స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారని చేయించుకోమంటే రుచి మీసేవ సెంటర్లో 16 వందల రూపాయల కట్టి స్లాట్ బుక్ చేసుకోవడం జరిగిందని, స్లాట్ బుక్ చేసుకొని నెలరోజులవుతుందని , నా పేరు పైన చేయడం లేదని ఇట్టి విషయం పైన పలుసార్లు ఎమ్మార్వో కార్యాలయమునకు వెళ్తే అక్కడ ఉన్నటువంటి సిబ్బందితో ఎమ్మార్వో కార్యాలయంలోనికి రానివ్వడం లేదని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్లాట్ బుక్ చేసిన తర్వాత రెండు రోజులలోనే రిజిస్ట్రేషన్ అవుతుందని కానీ నన్ను కావాలని ఆర్డీఓ కార్యాలయానికి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలని చెప్తున్నారని అన్నారు. మీసేవ సెంటర్లో కూడా స్లాట్ బుక్ చేసిన వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తారు.కానీ నా దగ్గర మీసేవ సెంటర్ యజమాని నా దగ్గర 1600 రూపాయలు తీసుకొని స్లాట్ బుక్ చేసి నెలరోజులు అవుతుందని అతనిని అడుగుతే ఎమ్మార్వో ఆపమన్నారని అందుకే ఆపడం జరిగిందని నీవు ఇక్కడ ఏం మాట్లాడవద్దు ఏదైనా మాట్లాడాలంటే ఎమ్మార్వో తోటి మాట్లాడాలని ఇక్కడి నుంచి వెళ్ళిపో అని అంటున్నాడని అందుకే ఈరోజు జిల్లా ప్రజావాణికి రావడం జరిగిందని , ఈరోజు జిల్లా ప్రజావాణి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని , వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించారని త్వరలోనే నీకు న్యాయం చేస్తామని చెప్పారని తెలిపారు.

# సామూహిక కుంకుమార్చన మహోత్సవం

నీలగిరి వార్త:
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదిరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన మహోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు నాగుల్ గామా పద్మా- విట్టల్ శివ దుర్గ గోల్డెన్ సిల్వర్ మర్చంట్ యాజమాన్యం వారి ఆర్థిక సౌజన్యంతో అన్నప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. ఈనెల 4 వారాల అన్న ప్రసాద వితరణ దాతగా వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# బీసీ సంఘాల ఉద్యమాల ఫలితంగానే బీసీ డిక్లరేషన్, కులగణన

**జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రాజీవ్ కుమార్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లాలో సంఘాల పోరాటాలతోనే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్ గాంధీ బీసీ డిక్లరేషన్ ప్రకటించడం జిల్లాకే గర్వకారణమన్నారు. ఈ తరం,భవిష్యత్తు తరాలు విద్య ఉద్యోగ,సామాజిక, ఆర్థిక,రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతి పదికన, సామాజిక న్యాయం కల్పించాలంటే ఈ కులగణన ప్రధానమైనదని అన్నారు.దేశంలో చారిత్రాత్మక ఘట్టంగా మార నున్న ఈ కుల గణనకు సిఎం రేవంత్ రెడ్డి డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం ఆర్.కృష్ణయ్య పోరాటంలో మరో మైలు రాయి అని అన్నారు.ప్రతి ఒక్కరు తమ వివరాలను ఈ సర్వేలో నమోదు చేసుకోవాలి అని అన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు బీసీ లు విజయం సాధించింది తీరుతారని దీమ వ్యక్తం చేశారు.ఇదే తరహాలో కేంద్ర ప్రభుత్వం బీసీ ప్రధాని మోడీ జన గణన, కుల గణన చేసి బీసీ ల పట్ల చిత్తశుద్ధి తెలియ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బాలయ్య పటేల్,వితల్ రావు,తాడ్వాయి బీసీ సంఘం కార్యదర్శి ప్రవీణ్ జిల్లా బీసీ విద్యార్థి నాయకుడు ఇమ్రాన్, బహుజన నాయకులు సంతోష్,రాములు, పోచయ్య,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.